## క్లుప్తంగా

### ముగిసిన క్రికెట్ టోర్నీ



విన్నర్స్ జట్టుకు కప్ అందజేస్తున్న మేయర్ బీవై రామయ్య

కర్నూలు (న్యూటౌన్): ఈ నెల 7వ తేదీన కర్నూలు మండలం గార్గేయపురంలో ప్రారంభించిన వైఎస్సార్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. పోటీల్లో 58 జట్లు పాల్గొనగా నెలరోజుల పాటు అట్టహాసంగా జరిగాయి. మెగా క్రికెట్ టోర్నీలో గెలుపొందిన జట్లకు బహుమతులు, మెమొంటోలను కర్నూలు నగర మేయర్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు బీవై రామయ్య తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. విన్నర్స్‌గా నిలిచిన బుల్లెట్ లెవెన్స్ జట్టుకు రూ.30 వేలు, రన్నర్స్‌గా నిలిచిన గార్గేయపురం జట్టుకు రూ.20 వేలు, మూడవ స్థానంలో నిలిచిన మండ్లెం జట్టుకు రూ.10 వేలు నగదు అందజేశారు.

### ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు



కొత్తూరు వద్ద బోల్తా పడిన ఆటో

కోడుమూరు: మండల పరిధిలోని కొత్తూరు గ్రామం దగ్గర శనివారం ఆటో బోల్తా పడి ముగ్గురు గాయాల పాలయ్యారు. కర్నూలు నుంచి మంత్రాలయం వెళ్తున్న ఆటో కొత్తూరు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కర్నూలుకు చెందిన వెంకటేశ్వర్లుతో పాటు మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. క్షతగ్రాతులను చికిత్స నిమిత్తం విశ్వభారతి హాస్పిటల్‌కు తరలించారు. కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రతి ఇంటికీ మంచినీరు



భూమి పూజ చేస్తున్న దృశ్యం

పాణ్యం: ప్రతి ఇంటికీ కుళాయి, సురక్షిత మంచినీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం గోరుకల్లు గ్రామంలో జల్‌జీవన్‌మిషన్ ద్వారా మంజూరైన రూ.30 లక్షతో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ కార్యక్రమానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉసేన్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, ఉసేన్‌సా, లక్ష్మీమద్దయ్య, గోపాల్, శేఖర్, గ్రామ కార్యదర్శి భీమ్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### 276 కొత్త పింఛన్ల మంజూరు

సి.బెళగల్: మండలానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 276 కొత్త పింఛన్లు మంజూరు చేసినట్లు ఎంపీడీఓ రాముడు శనివారం తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న 16 గ్రామ సచివాలయాల పరిధిలోని 21 గ్రామాలకు ఇప్పటి వరకు 6,960 పింఛన్లు ఉన్నాయని, వీటికి అదనంగా 276 కొత్త పింఛన్లతో మొత్తం 7,236 పింఛన్లు అయ్యాయని వివరించారు. లబ్ధిదారులకు నేటి (ఆదివారం) నుంచి కొత్త పింఛన్ల పంపిణీ ఉంటుందని ఎంపీడీఓ తెలిపారు.

### విద్యా రంగంలో సరికొత్త విప్లవం



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న కర్నూలు ఎంపీపీ వెంకటేశ్వరమ్మ

కర్నూలు (న్యూటౌన్): ప్రభుత్వ విద్యా రంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సరికొత్త విప్లవం తీసుకొచ్చారని కర్నూలు మండల అధ్యక్షురాలు ధర్మవరం వెంకటేశ్వరమ్మ అన్నారు. శనివారం కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. మనబడి – నాడు నేడుతో పాఠశాలలను ఎంతో సుందరంగా తీర్చిదిద్దారన్నారు. విద్యార్థులకు సాంకేతిక విద్య చేరువ చేసేందుకు కొత్తగా ట్యాబ్‌లు అందజేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షులు డి.వాసు, గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, ప్రిన్సిపాల్ సర్జున్నీసాబేగం, స్కూల్ కమిటీ చైర్మన్ అలిషేర్‌బాషా, పంచాయతీ కార్యదర్శి గురుస్వామి పాల్గొన్నారు.

# చంద్రబాబు పరిపాలనంతా కరువే

- ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయండి
- సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని



గడివేముల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని

గడివేముల: టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో వర్షాలు పడక ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రమైన గడివేములలోని రాజరాజేశ్వరీ పాఠశాల సమావేశ మందిరంలో సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టే మాటలు చెబుతున్నారన్నారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారని ఆరోపించారు. చంద్రబాబు పరిపాలనంతా కరువన్నారు. 2004లో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చాక సకాలంలో వర్షాలు పడటంతో పాటు రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించి వ్యవసాయం పండుగ చేశారని కొనియాడారు. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ మూడేళ్లలో నెరవేర్చారన్నారు. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థలు ఎంతో బాగా పని చేస్తున్నాయని, దీంతో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం వచ్చిందన్నారు. కొత్తగా నియమితులైన సచివాలయ కన్వీనర్లు వలంటీర్లతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ఇప్పటి వరకూ అందించిన పథకాలను వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలన్నారు. ప్రజలతో మమేకమై వైఎస్సార్‌సీపీ బలోపేతానికి మరింత కృషి



హాజరైన సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు

చేయాలని పిలుపునిచ్చారు. జనవరి నుంచి పెంచిన పింఛన్ సొమ్మును అవ్వాతాతలకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, సింగిల్‌విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ కాలునాయక్, ఎంపీటీసీలు శ్రీనివాసులు, సావిత్రి, మద్దమ్మ, సర్పంచ్‌లు నాగేశ్వరరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శేఖర్, మాలిక్‌బాషా, ఉప సర్పంచ్‌లు బాలచెన్ని, శివానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శివరామిరెడ్డి, రఘుమాధవరెడ్డి, శిరుప శ్రీనివాసరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, మేఘనాథరెడ్డి, భూపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కరెడ్డి, కృష్ణారెడ్డి, పుల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**కాలెండర్ విడుదల చేసిన ఎమ్మెల్యే**

మండల పరిధిలోని గడిగరేవుల గ్రామ సమీపంలో వెలసిన శ్రీ దుర్గాభోగేశ్వరాలయం 2023 సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి విడుదల చేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆలయంలో జరుగుతున్న పనులను ఈఓ చంద్రశేఖరరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, జెడ్పీటీసీ ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి ,మాజీ చైర్మన్ గోపాలయ్య, ప్రధానార్చకులు శ్యాంసుందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

### నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు



ఎస్‌ఈని సన్మానిస్తున్న దృశ్యం

ఓర్వకల్లు: ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలో నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌ఈ రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని నన్నూరు వద్ద గల 400 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎస్‌ఈతో పాటు, కర్నూలుకు చెందిన ఎస్‌ఈ కృష్ణకుమార్(ఓఅండ్ఎం), ఈఈ మధుసూదన్‌రావు(ఓఅండ్ఎం), ఎంఆర్‌టీ ఈఈ వేణుమాదవ్ సంయుక్తంగా సందర్శించారు. అక్కడ పని చేస్తున్న సిబ్బంది పనితీరును పరిశీలించారు. సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరా చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్‌ఈని సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం అధికారులు కర్నూలు శివారులో ఉన్న కార్బైడ్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న 250 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించినట్లు సమాచారం.

# వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేద్దాం

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



సి.బెళగల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కోడుమూరు/సి.బెళగల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ, వార్డు కన్వీనర్లు పనిచేయాలని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు. శనివారం కోడుమూరు, సి.బెళగల్ మండలాల వలంటీర్లు, సచివాలయ కన్వీనర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోడుమూరులో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు గుర్తు చేసేందుకు ప్రతి వార్డు కన్వీనర్ పని చేయాలని పిలుపునిచ్చారు. పింఛన్లపై తెలుగుదేశం పార్టీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలనే ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని కోరారు. కోడుమూరు నియోజకవర్గంలో గడిచిన మూడున్నరేళ్లల్లో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని టీడీపీ నేతలకు సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఆ పార్టీ నేతలకు లంచాలు ఇవ్వలేక కాంట్రాక్టర్లు పారిపోయేవారని అన్నారు. కోడుమూరులో తాగునీటి దాహార్తిని తీర్చేందుకు రూ.12 కోట్లతో పైపులైన్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. 10 రోజుల్లో కొత్తపల్లె -గోరంట్ల కాజ్‌వే నిర్మాణానికి భూమి పూజ చేస్తామని తెలియజేశారు. గూడూరులో రూ.50 కోట్ల వ్యయంతో నీటి ట్యాంకులు నిర్మించామన్నారు. ఇది అభివృద్ధి కాదా అని టీడీపీ నేతలను ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికలకు 18 నెలల సమయం ఉందని, ఇప్పటి నుంచే ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలాకృష్ణ, వైఎస్సార్‌సీపీ నేత లు విజయ్ యాదవ్ ,ప్రభాకర్ ,రాజశేఖర్ ,అయ్య ప్ప, మల్లేష్ ,మధు, తదితరులు పాల్గొన్నారు.

**సి.బెళగల్‌లో...**

మండల కేంద్రం సి.బెళగల్‌లోని స్త్రీ శక్తిభవన్‌లో ఎంపీపీ బొంతల మునెప్ప అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ... ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పథకాలను అర్హులకు చేరేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలిసభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ రాముడు, ఈఓఆర్డీ సందీప్, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి మహానంది, నాయకులు మణిక్యారెడ్డి, జగదీశ్వరరెడ్డి, క్రిష్టారెడ్డి, జయరామిరెడ్డి, కొత్తకోట, బ్రాహ్మణదొడ్డి సర్పంచ్‌లు శ్రీనివాసులు, దస్తగిరి, రాముడు, మద్దిలేటి, లోకేష్, లక్ష్మన్న, సూర్యచంద్ర, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

### ఇళ్ల నిర్మాణాల పరిశీలన

కోడుమూరు: మండలంలోని గోరంట్ల గ్రామంలో జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో చంద్రశేఖర్ శనివారం పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. అలాగే గోరంట్ల గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఆయుష్మాన్ భారత్ సర్వే త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

సి.బెళగల్: మండల ర లోని కొండాపురంలోని జగనన్న కాలనీలో హౌసింగ్ ఏఈ సుమంత్ పర్యటించారు. గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఉన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయం



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం కల్లూరు అర్బన్ 32వ వార్డు 81వ వార్డు సచివాలయం పరిధిలోని గోవర్ధన్‌నగర్, గంగావతి నగర్‌లలో స్థానిక కార్పొరేటర్ సాన శ్రీనివాసులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల వల్ల పొందిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతు... సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కాశపోగు జయరాముడు, సంగాల సుదర్శన్‌రెడ్డి, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివ శంకర్‌రెడ్డి, 21వ వార్డు ఇన్‌చార్జ్ వైజా బాలచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నంద్యాల పార్లమెంట్ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి సందేపోగు శివ, పర్ల సుంకన్న, గోపినాథ్, ముళ్ల హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

### సుంకేసులకు నిలిచిన ఇన్‌ఫ్లో

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లో నిలిచి పోయినట్లు శనివారం డ్యాం అధికారులు తెలిపారు. దీంతో డ్యాం గేట్లు బంద్ చేశామన్నారు. డ్యాంలో 0.990 టీఎంసీల నీరు నిల్వ ఉందని, కేసీ కెనాల్‌కు 1,058 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు వారు పేర్కొన్నారు.

### రీ సర్వేకు సహకరించాలి

కర్నూలు (న్యూటౌన్): మండలంలోని జగనన్న శాశ్వత భూ హక్కు – భూ రక్షణ పథకంలో భాగంగా జరుగుతున్న భూముల రీ సర్వేకు రైతులందరూ సహకరించాలని కర్నూలు రూరల్ తహసీల్దార్ డి వెంకటేష్ నాయక్ అన్నారు. శనివారం వీఆర్‌ఓలు, గ్రామ సచివాలయ సర్వే సహాయకులు, వీఆర్‌ఏలు చేపట్టిన రీ సర్వేపై సమీక్షించారు.



### కార్మికులే కార్పొరేషన్‌కు వెన్నెముక

-మేయర్ బీవై రామయ్య



కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న మేయర్ రామయ్య

కల్లూరు: పారిశుద్ధ్య కార్మికులే మున్సిపల్ కార్పొరేషన్‌కు వెన్నెముక అని వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బీవై రామయ్య అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని నగర పాలక సంస్థలో పని చేస్తున్న 1,173 మంది పారిశుద్ధ్య కార్మికులకు శనివారం మేయర్ క్యాంపు కార్యాలయంలో మిఠాయి బాక్సులను పంపిణీ చేశారు. ఆయా వార్డులో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ల నేతృత్వంలో స్థానిక కార్పొరేటర్లు పంపిణీ చేయగా 19వ వార్డులోని పని చేస్తున్న కార్మికులకు మేయర్ అందజేశారు. అలాగే నగర పాలక సంస్థ ఉన్నతాధికారులకు, కార్పొరేటర్లకు మేయర్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ చిరు కానుకలు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే అధికారులు, సిబ్బంది, కార్మికులను కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామన్నారు. విజయాలు వచ్చిన, పండుగలు వచ్చినా కార్మికులతో కలసి వేడుకలను జరుపుకుంటామన్నారు. నూతన సంవత్సరంలో కూడా వారి భాగస్వామ్యంతోనే మరింతగా నగరాభివృద్ధికి అడుగులు పడేలా చూస్తామన్నారు.

# గడపగడపలో సమస్యలు పరిష్కరించాలి

– ఎంపీడీఓలతో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు(న్యూటౌన్): గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజలు విన్నవించుకున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఎంపీడీఓలను ఆదేశించారు. శనివారం రాత్రి కర్నూలు ఎంపీడీఓ కార్యాలయంలో కోడుమూరు, కర్నూలు, సి.బెళగల్ ఎంపీడీఓలు చంద్రశేఖర్, ఎన్.భాస్కర్ నాయుడు, రాముడు, కర్నూలు రూరల్ తహసీల్దార్ డి.వెంకటేష్ నాయక్‌లతో ఆయన సమావేశమై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జనవరి 2 నుంచి 4వ తేదీ వరకు గూడూరు మున్సిపాల్టీలో, 5 నుంచి 7వ తేదీ వరకు సి.బెళగల్ మండలంలోని గ్రామాల్లో ఉంటుందన్నారు. 9 నుంచి 11వ తేదీ వరకు కోడుమూరు మండలం ఎర్రగుడి, చిల్లబండ గ్రామాల్లో, 12న కర్నూలు మండలం ఇ.తాంద్రపాడులో, 13న దిగువపాడు, 17 నుంచి 21వ తేదీ వరకు గూడూరు మున్సిపాలిటీలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 23 నుంచి 26వ తేదీ వరకు కోడుమూరు పట్టణంలో, 27 నుంచి 28వ తేదీ వరకు సి.బెళగల్‌లో, 30, 31 తేదీలలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఈ నెల 3న గూడూరు మండలంలో, 4వ తేదీన కోడుమూరులో, 5వ తేదీన సి.బెళగల్‌లో, 6వ తేదీన కర్నూలు మున్సిపాలిటీలో, 7న కర్నూలు మండలంలో వైఎస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

### పశువుల వసతి గృహం తనిఖీ



తడకనపల్లె పశువసతి గృహాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ వెంకట సుబ్బయ్య

కల్లూరు: కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో ఉన్న పశువుల వసతి గృహాన్ని డీఆర్‌డీఏ, వైకేపీ ప్రాజెక్టు అధికారి వెంకట సుబ్బయ్య శనివారం తనిఖీ చేశారు. వసతి గృహంలో కల్పిస్తున్న వసతులపై చర్చించారు. అనంతరం గ్రామంలో పాలకోవ తయారీ విధానంను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీధరరావు, డీపీఎం(జీవనోపాధులు) నర్సమ్మ, ఎంపీఎం, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

### అప్రమత్తంగా ఉండాలి

సి.బెళగల్: ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈఓఆర్డీ సందీప్ అన్నారు. శనివారం ఆయన ఈర్లదిన్నె గ్రామంలో పర్యటించి డెంగీ అనుమానిత వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించి, పరిశుభ్రత చర్యలను చేపట్టాలని సర్పంచ్ పెద్దక్కకు సూచించారు.